287) హిందోళవసంతం

ప॥ అమ్మవారు నయ్యవారు నండనె కూచున్నవారు । యిమ్ముల నిద్దరూ జాణలే మందమే ॥

చ॥ కొల్లున నవ్వీనతడు గుట్టున నున్నది యాకె । తెల్లవారుదాకా మాటదిద్దనె పట్టె ।
పల్లద మాతని వంక పంతము లీ చెలివంక । యిల్లిదె యిద్దరూసరె యేమందమే ॥

చ॥ తొక్కుబాదము లతడు తొరలిపెనగు నీకె । చెక్కుల నొక్కి బుద్ధులు చెప్పనె పట్టె ।
మొక్కల మాతనిపాలు మురిపెమీ సతిపాలు । యెక్కెజల మిద్దరికి నేమందమే ॥

చ॥ చేతులు చాచు నతడు సిగ్గున నుండు నీకె । యీతల విడే లిద్దరి కియ్యనె పట్టె ।
ఆతడు శ్రీవేంకటేశు డలమేలు మంగయింతి । యేతుల నిద్దరూ గూడి రేమందమే ॥